మధ్యాహ్నం ఒంటిగంట అవుతోంది! బాబుని పడుకోబెట్టి ఏదో వీక్లీ చేతబుచ్చుకుని తానూ పక్కనే నడుంవాల్చిన అరుణ కాలింగ్‌బెల్ శబ్దం విని లేచింది. "వేళ కాని వేళ యిప్పుడెవరొచ్చారబ్బా?! పోస్టుమేన్ కూడా వచ్చి వెళ్లిపోయాడు..." అనుకుంటూ వెళ్లి తలుపుతీసి గుమ్మంలో శ్రీహరితోబాటు యింకో అపరిచిత వ్యక్తి కూడా వుండటంతో చప్పున లోపలికి తప్పుకుంది.

"రా రా, లోపలికి రా!" స్నేహితుణ్ణి సాదరంగా ఆహ్వానిస్తూ లోపలికి వచ్చాడు శ్రీహరి.

అరుణ గబగబావెళ్లి నిద్రపోతున్న వదినగారిని లేపింది.

"వదినా, అన్నయ్య వచ్చాడు! కూడా యింకెవరో కూడా వున్నారు. లేలే..."

కమల లేచేసరికి శ్రీహరి లోపలికి రానేవచ్చాడు. వదినా మరదళ్లిద్దరి మొహాల్లో ప్రశ్నార్థకాన్ని చూసి నవ్వుతూ, "ఎవరో వచ్చారనుకుని కంగారుపడిపోతున్నారేమిటర్రా? నువ్వూ గుర్తుపట్టలేకపోయావే అరుణా, వచ్చింది ఎవరనుకున్నారు, మన రాజాయే" అన్నాడు.

వచ్చిన వ్యక్తిపేరు విని వదినా మరదళ్లిద్దరూ ఒక్కసారి ఉలిక్కిపడ్డారు.

చాలా రోజులతర్వాత వచ్చిన కుటుంబస్నేహితుడి ఆగమనంతో కమల సంభ్రమంగా ఉలిక్కిపడితే, మారిన తనజీవిత పరిస్థితులతో ఒకనాటి పరిచితుని కళ్లఎదుట ఎలా పడాలా అన్న ఆందోళనతో అరుణ ఉలిక్కిపడింది.

శ్రీహరి చెబుతున్నాడు. "రాజాకి ఈ వూరు ట్రాన్స్‌ఫర్ అయిందిట! పాపం తల్లీ తండ్రీ యిద్దరూ ఒకేసారి యాక్సిడెంట్‌లో పోయారట! ఇప్పుడు పూర్తి ఒంటరివాడు! ఈ వూళ్లో వుండడానికి ఏదైనా యిల్లు చూసుకోవాలంటుంటే మనింటికి తీసుకువచ్చాను! సరే, ఆ వివరాలు తర్వాత మాట్లాడుకుందాంగాని ముందు కాస్త కాఫీ టిఫినూ ఏర్పాట్లుచూడండి! అన్నింటికంటే ముందు ఓసారి వచ్చి అతన్ని పలకరించి వెళ్లండి!" అన్నాడు.

శ్రీహరి చెప్పిన వివరాలతో వదినా మరదళ్లిద్దరి మొహాలూ మరింత సీరియస్‌గా అయ్యాయి.

కమల శ్రీహరి వెనక ముందుగదిలోకి నడవబోయింది.

అరుణ మాత్రం నిలబడ్డచోటులోంచి కదలలేదు!

అరుణ మనోభావాన్ని గమనించిన శ్రీహరి అరుణ దగ్గరకివచ్చి, "అరుణా, నీ బాధ నాకు తెలియనిది కాదమ్మా! కాని విధి చేసినదానికి ఎంతకాలమని యిలా క్రుంగిపోతూ జీవిస్తావు?! పైగా, రాజా నలుగురిలా నాలుకచివరి సానుభూతితో మనసులో బాధని మరింత కెలకాలనే మనస్తత్వంవున్నవాడు కాదు! కాస్త నలుగురిలో తిరిగితే నీ మనసుకీ శాంతి లభిస్తుంది! పద!" అన్నాడు మృదువుగా. ఇక అన్నగారిమాట కాదనలేనట్టు మౌనంగా పైట భుజాలచుట్టూ కప్పుకుని శ్రీహరివెంట నడిచింది అరుణ.

ముందుగదిలో కుర్చీలో కూర్చున్న రాజేంద్ర శ్రీహరి వెనకే వచ్చిన కమలనీ, అరుణనీ చూసి నవ్వుతూ పలకరించాడు.

కమల ఏవో కుశలప్రశ్నలు వేస్తూ, అతని తల్లీ తండ్రీ పోయినందుకు సానుభూతి తెలిపింది.

అరుణ మాత్రం ఆకుచాటు పువ్వులా నిశ్చలంగా



# పడమటి సంధ్యారాగం

— లక్ష్మీగాయత్రి

నిలబడిపోయింది.

ఆడబడుచు యిబ్బంది గ్రహించిన కమల, "సరే, మీరిద్దరూ కబుర్లు చెప్పుకుంటూవుండండి. మేం టిఫిన్ ఏర్పాట్లు చూస్తాం!" అంటూ అరుణని తీసుకుని లోపలికి వెళ్లిపోయింది.

ఏవో మాటలయాక, "అరుణకి యింకా పెళ్లి చెయ్యలేదా. హరీ?" అంటూ ప్రశ్నించాడు రాజేంద్ర.

శ్రీహరి నిట్టూర్చాడు— "పెళ్లితోనహా అన్ని ముచ్చట్లూ తీరిపోయాయి దాని బతుక్కి!" అంటూ.

---

జీవితంలో ఎటువంటి విషాదాలు ఎదుర్కోవలసి వచ్చినా, వాటిని అధిగమించగలమనే నమ్మకం ప్రతి వ్యక్తిలోనూ వుండాలి. 'రేపటి శుభోదయం' మీద నమ్మకం ఏర్పరచుకోకపోతే జీవితం నిరర్థకంగా కనిపిస్తుంది. ఆదరించే వ్యక్తుల ప్రేమాభిమానాలను అర్థం చేసుకోగలిగితే, జీవితం మరింత అర్థవంతంగా వుంటుంది!

"ఏమిటి హరీ, ఏమైంది! అరుణ కూడా యిదివరకులా హుషారుగా లేదు!" ఆత్రుతగా అడిగాడు రాజేంద్ర.

"దాని హుషారంతా దాని పెళ్లితోనే చచ్చిపోయింది రా!" శ్రీహరి చెప్పసాగాడు. "అది టెన్త్ పాసయ్యే సరికే నాన్నగారు పోయారు. నీకూ తెలుసు కదా! అప్పటికి మీరిక్కడే వున్నారు. ఆ తర్వాత అమ్మ దాన్ని మరీ కంటికిరెప్పలా చూసుకుంది. నేనూ నా ప్రాణంకంటే ఎక్కువగా చూసుకున్నాను. మా అదృష్టం బాగుండి కమల కూడా దాన్ని తల్లిలా ఆదరిస్తుంది. మా ముగ్గురి ప్రేమా చాలదని, దాన్ని యింకా గుండెల్లో పెట్టుకుని అపురూపంగా, చూసుకునే మొగుడుంటే అది యింకా సుఖపడిపోతుందని దాని బి.ఎ. పూర్తయినా అవకుండానే పెళ్లి చేసేశాం. పెళ్లికొడుకు కుటుంబం మా చిన్నాన్నగారికి తెలుసు! ఆయన పత్తాసుతో కళ్లు మూసుకుని దర్జాగా పెళ్లి చేసేశాం. తీరా పెళ్లయాక మా బావగారు నకలగుణాభిరాముడని బైటపడింది. ఆ రహస్యం అప్పటిదాకా బైటికి పొక్కకుండా జాగ్రత్తపడ్డారు వాళ్లు. పెళ్లయేదాకా లాలింపులకీ బుజ్జగింపులకీ అలవాటుపడ్డ

అరుణ పెళ్ళయిన వారంతిరక్కుండా త్రాగుబోతు మొగుడి మోటుప్రవర్తన భరించలేక గుండెలు వగిలేలా ఏడ్చింది! నోరెత్తడానికి వీల్లేదని ఈ రహస్యం ఎక్కడైనా బైటికి పొక్కిందంటే చంపేస్తానని అత్తగారు బెదిరించిందిట! దాంతో యీ పిచ్చిపిల్ల బాధంతా గొంతులోనే దిగమింగుకుని నెల తిరిగేనరికల్లా చిక్కి శల్యమైంది. దాన్ని బావగార్ని మొదటి వండక్కి తీసుకొద్దామని నేను వెళ్లేనరికి యిదీ వరిస్థితి. నేను గుమ్మంలో అడుగు పెట్టేనరికల్లా ''రోగిష్టిపిల్లని మాకు అంటగట్టారం''టూ వాళ్ల అత్తగారు నా మీద సున్నితంగానే బాణాలు విసిరింది. వండక్కి వంపటానికి వీల్లేదంది. ఆఫీసునించి వచ్చిన మా బావగారు కూడా శెలవులేదు రాను పొమ్మన్నారు. మొదటి వండగ గనుక స్కూటర్ కొనుక్కోవటానికి కావలసిన డబ్బుని కానుకగా అక్కడికే తీసికెళ్లి యిచ్చి 'వండగ వేడుక' ని అక్కడే జరిపించవలసిందిగా మా బావగారు, ఆయన తల్లి యిద్దరూ ఆజ్ఞాపించారు. అందులో నన్నుగాని, మా అమ్మనిగాని, నా భార్యా పిల్లల్నిగాని వండక్కి అక్కడికి రమ్మన్న సూచన ఏమీలేదు. నా చెల్లెలి సంసారం ఎలావుందో, దాని కష్టసుఖాలేమిటో విచారించే కనీసవుటవకాశంలేని వరిస్థితి. సరే, డబ్బు కోసం దాన్నేమైనా బాధలు పెడుతున్నారేమోనని వెంటనే బ్యాంకులో వున్నదంతా వూడ్చి వదివేల రూపాయలు తీసికెళ్లి వండక్కి రెండురోజుల ముందుగానే యిచ్చి వచ్చాను! సంతోషించినట్టే కనబడ్డారు. ఆ తర్వాత ఆ డబ్బుతో స్కూటర్ కూడా కొనుక్కున్నారు. స్కూటర్ కొనుక్కున్న నెల్లాళ్లకి తప్పతాగి స్కూటర్మీద వస్తూ యాక్సిడెంట్అయి మా బావగారు అక్కడికక్కడే పోయారు. అప్పటికి అరుణకి మూడోనెల. అరుణ పాదమహిమవల్లే తమకొడుకు పోయాడని, మేం ఉసూరుమంటూ యిచ్చిన డబ్బుతో కొనుక్కున్న స్కూటర్ అతని ప్రాణాలు తీసిందని యిలా నానా శాపనార్థాలు పెడుతూ బావగారు పోయిన పన్నెండవరోజునే అరుణని మా యింటికి వంపించేశారు. అంతా అయిపోయిన తర్వాత ఇంక చక్కబెట్టడానికి ఏమీ లేనిస్థితిలో మాకు అంతా తెలిసింది. నాకు వెర్రి ఆవేశం వచ్చింది. అరుణకి అబార్షన్ చేయించేస్తానన్నాను. కాని అరుణే ఒప్పుకోలేదు. ''నా ప్రారబ్దానికి ఆ పసికందేంచేస్తాడన్నయ్యా? పోనీ వాణ్ణయినా నాకు మిగలనీ'' అంటూ ఏడ్చింది. ఇష్టమైనవి తింటూ పూలూ, గాజులూ అలంకరించుకుని వేడుకలు జరుపుకోవాల్సిన వరిస్థితిలో వైధవ్యచిహ్నాలతో ఏదో బ్రతకడానికి తింటూ నవమాసాలూ మోసింది! అరుణ వరిస్థితి చూసి యిటు మా అమ్మ జబ్బువడి అరుణ ప్రసవం కాకుండానే పోయింది! ఇప్పుడు అరుణా, బాబూ, యిద్దరూ యిక్కడే వుంటున్నారు! బాబుకి మొన్ననే ఏడాది దాటింది!'' అంటూ ముగించాడు శ్రీహరి.

రాజేంద్ర ఒక్క నిమిషం ఏమీ మాట్లాడలేకపోయాడు. తర్వాత, ''పోనీ, అరుణకి మళ్లీ పెళ్లి చేసెయ్యలేకపోయావా?'' అన్నాడు. ''సవ్యంగా జరిగే కల్యాణానికే యింత భాగోతం జరిగింది! యింక రెండో పెళ్లంటే మాటలా చెప్పు! నాకు చెయ్యాలనేవుంది. కాని చేసుకునే వాళ్ళుండొద్దూ! పైగా బాబు కూడా వున్నాడాయె! ఇవన్నీ అలావుంచి, అరుణ రెండోపెళ్లికి ఎంతమాత్రమూ సుముఖంగా లేదు! 'మళ్లీ పెళ్లిమాట ఎత్తావంటే మరి నీకీ చెల్లి కూడా మిగలదన్నయ్యా!'' అంటూ ఖచ్చితంగా చెప్పేసింది. ప్రైవేటుగా ఎమ్మే చేస్తోంది. ఏదో ఉద్యోగం చేస్తూ బతుకుతుందిట!'' అన్నాడు శ్రీహరి.

రాజా ఏదో అనబోతుండగానే కమల టిఫిన్ ప్లేట్లతో వచ్చింది.

అక్కడితో ఆ సంభాషణ ఆగిపోయింది.

* * *

రాజేంద్ర శ్రీహరి యింట్లో ఒక వాటాలో చేరి నెల కావస్తోంది. శ్రీహరి పిల్లలు జయరాం, మాధురి, అరుణ కొడుకు శ్రీకాంత్ ముగ్గురూ రాజా దగ్గర బాగా చేరికయిపోయారు. అరుణ కూడా నెమ్మది 'నెమ్మదిగా రాజాతో నిస్సంకోచంగా మాట్లాడటానికి అలవాటువడింది.

ఒకరోజు ఎవరిదో తెలిసిన వాళ్లింట్లో పెళ్లివుంటే శ్రీహరి, కమల వెళ్లారు. అరుణ పెరట్లో వప్పు రుబ్బుతోంది. ఆ రోజు ఆదివారం కావటంతో జయరాం, మాధురి యింట్లోనేవున్నారు.

శ్రీకాంత్ని తీసుకుని ఆటల కోసమని రాజా గదిలోకి వరిగెడుతున్న జయరాంతో, ''ఒరేయ్, బాబు జాగ్రత్త'' అని చెప్పి తనవనిలో నిమగ్నమైంది అరుణ.

వప్పు రుబ్బటం పూర్తిచేసి బైటికొచ్చేనరికి జయరాం, మాధురి ఎదురింట్లో పిల్లల్తో కలిసి ఆడుకుంటూ కనబడ్డారు. జయరాంని కేకేసి, ''బాబు ఏడిరా?'' అంటూ అడిగింది.

''రాజా అంకుల్ దగ్గర వున్నాడత్తా! అంకుల్ బాబుని చూసుకుంటానంటే మేం వచ్చేశాం!'' అన్నాడు జయరాం.

''సర్లే... వెళ్లు!'' అంటూ వాణ్ణి వంపించి బాబుని తీసుకొద్దామని రాజా గదిలోకి వెళ్లినదల్లా అక్కడి దృశ్యం చూసి చప్పున ఆగిపోయింది.

రాజా మంచంమీద రాజా గుండెల్లోకి ఒదిగిపోయి నిద్రపోతున్నాడు బాబు! వాడి లేతచేతులు రాజా మెడచుట్టూ పెనవేసుకుని వున్నాయి. వాడి నడుంమీద వున్న రాజాచెయ్యి వాణ్ణి మరింతగా తన గుండెలకి హత్తుకుంటున్నట్టు వుంది! బాబు కంటె ప్రశాంతంగా నిద్రపోతున్నాడు రాజా!

ఒక్క నిమిషం అలాగే నిలబడిచూసి నెమ్మదిగా వెనక్కితిరిగి వచ్చేసింది అరుణ. రెండు రోజులదాకా అరుణకి కళ్ళుమూసినా తెరిచినా రాజా గుండెల్లో ఒదిగిపోయి నిద్రపోతున్న బాబే కనిపించాడు. ''బాబు తండ్రి బ్రతికివుంటే వాడు తండ్రిదగ్గర అలాగే పడుకుని వుండేవాడేమో'' అనిపించింది. ఒక్క క్షణం... మళ్లీ తనకే అనిపించింది ''బాబు తండ్రి బ్రతికివున్నా ఆయనకి అంతటి మృదుత్వం' సాహార్దత ఎక్కడ?''

* * *

''మీతో ఓ విషయం మాట్లాడాలి!'' రాత్రి భోంచేసి పడుకుని ఏదో పుస్తకం చదువుతున్న శ్రీహరి దగ్గరకి వచ్చి నెమ్మదిగా అంది కమల.

జయరాం, మాధురి ముందుగదిలో చదువుకుంటున్నారు. అరుణ కూడా అక్కడే వుంది. కమల మాటలకి ఆశ్చర్యంగా చూశాడు శ్రీహరి. ''ఏమిటి, చెప్పు!'' అన్నాడు పుస్తకం పక్కనపెట్టి. కమల మంచంమీద అతని పక్కనే కూర్చుంది. ''మన పెళ్లై నేనిక్కడికి వచ్చేనరికి రాజేంద్ర యిక్కడే వుండేవాడు. మనింటికి తరుచూ వచ్చేవాడు కూడా! అయినా నాకప్పట్లో అతని గురించి అంత బాగాతెలీదు— ఏదో మంచివాడని తప్పిస్తే. ఇప్పుడు రెండు నెలల్నించీ అతన్ని యింత దగ్గరగా చూస్తుంటే నాకో ఆలోచనవస్తోంది...'' అంటూ ఆగింది. ఆ సరికి శ్రీహరి కమల చెప్పబోయేదేమిటో చూచాయగా అర్థమైంది.

కమల తిరిగి చెప్పసాగింది. ''రెండు నెలల్నించి చూస్తున్నానుగదా, రాజా శ్రీకాంత్ని లాలించే తీరుచూస్తుంటే వాళ్లిద్దరూ వరాయివాళ్లని ఎవరికీ అనిపించదు. ఆఫీస్ నుంచి రాగానే బాబుని ఎత్తుకోందే ఏ వనీ చెయ్యడు. వాడు కూడా రాజా దగ్గర ఎంత మాలిమి అయిపోయాడంటే మొన్నరాత్రి చూశారు గదా, రాజా దగ్గరే పడుకుంటానని ఎంత పేచీపెట్టాడో?! అఖరికి వాడు రాజా గుండెలమీద నిద్రపోయాక జయరాం వెళ్లి తీసుకొచ్చాడు. అరుణతో కూడా రాజా ఎంతో స్నేహంగా మాట్లాడుతున్నాడు. అరుణ కోసమని పుస్తకాలు కూడా తెచ్చి యిచ్చాడు. యివన్నీ చూస్తుంటే శ్రీకాంత్కి రాజా తండ్రి అయితే ఎంత బావుంటుందో గదా అనిపిస్తోంది...''

శ్రీహరి నవ్వాడు. ''కమలా! అరుణ నా కంటె ఏడేళ్లు చిన్నది. రాజా నా ఈడువాడే. అంటే అరుణకీ రాజాకీ ఏడేళ్లు తేడా. అరుణ టెన్త్ పాసయి, నాన్నగారు పోయే నాటికి రాజా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తయి ఉద్యోగప్రయత్నంలో వున్నాడు. ఒక్కడే కొడుకు. కావలసినంత ఆస్తి. ఉద్యోగం వెంటనే దొరక్కపోయినా అతనికొచ్చిన లోటేమీలేదు. ఆ స్థితిలో నాన్నగారు పోయిన సంవత్సరంలోగా దాని పెళ్లి చేసేద్దామని అనుకుంటున్నప్పుడు రాజా గురించి కూడా ఆలోచించాం. నీకీ సంగతులన్నీ అట్టే తెలియవేమో. నువ్వు కాపురానికి వచ్చిన మొదట్లో సంగతి యిది! అమ్మ కూడా రాజాని అల్లుణ్ణి చేసుకోవటానికి ఎంతో సంబరపడింది. నేను రాజాని డైరక్ట్గా అడగలేదనుకో. కాని రాజా తండ్రి దగ్గర చూచాయగా ఆ ప్రసక్తి తెచ్చాను. దానికి ఆయన రాజాకి రెండు మూడు దగ్గర సంబంధాలున్నాయని ఒకవేళ అవి తప్పిపోయినా యాభైవేలకి పైగా కట్నం యిచ్చి పిల్లనిస్తామని కావలసినంత మంది వస్తున్నారని జవాబు చెప్పారు. రాజా అభిప్రాయం కూడా అదేనన్నట్టు మాట్లాడారు. ఏడేళ్లక్రితం మాట యిది! మరి రాజా యిప్పటికీ ఎందుకు పెళ్లి చేసుకోలేదో నాకు తెలీదు. మొన్న ఏదో మాటల్లో అడిగితే నవ్వి వూరుకున్నాడు. మొదట కన్యగా నా చెల్లెల్ని యివ్వటానికే వెనకాడిన వాణ్ణి యిప్పుడు దానితోపాటు దాని కొడుకుని కూడా స్వీకరిస్తావా అని ఏ మొహం పెట్టుకుని అడగమంటావో చెప్పు!'' అన్నాడు.


కమల ఒక్క క్షణం మాట్లాడలేకపోయింది. తర్వాత, ''అప్పటి వరిస్థితులు వేరు. యిప్పుడు రాజా తల్లీ తండ్రీ యిద్దరూలేరు. రాజా అభిప్రాయమేమిటో అప్పుడూ యిప్పుడూ కూడా ఖచ్చితంగా మీకు తెలీదు. యిప్పుడు మనం అడిగితే రాజా కాదనడని ఎందుకో నాకు బాగా నమ్మకంగా అనిపిస్తోందండీ!'' అంది.

''ఏమైనాసరేగానీ, రాజా యింకా మనింట్లోచేరి రెణ్ణెల్లు నిండాకాలేదు. అప్పుడే అతన్ని పట్టుకుని అలా అడగడం నా వల్ల కాని పని! చూద్దాం... మరికొన్నాళ్లు పోనీ'' అంటూ మళ్లీ పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు శ్రీహరి.

* * *

కమల తల్లికి ఒంట్లోబాగాలేదని వుత్తరం రావటంతో కమల పుట్టింటికి వెళ్లింది. వెళ్లబోయే ముందు అరుణకి సవాలక్ష అప్పగింతలూ జాగ్రత్తలూ చెప్పి వెళ్లింది.

ఆ రోజు మధ్యాహ్నం శ్రీకాంత్ పడుకున్నాక తీరిగ్గా




కూర్చుని చీరకి ఫాల్ కుట్టుకుంటోంది అరుణ. ఇంతలో గేటు చప్పుడయ్యేసరికి వెళ్లి చూసింది.

రాజా లోపలికి వస్తున్నాడు! మనిషి మామూలుగా కాకుండా బాగా అలిసిపోయినట్టు, వడగొట్టినట్టు వున్నాడు.

చప్పున తలుపు తీసుకుని బైటికి వెళ్లింది అరుణ.

తన వాటాతాళం తీయబోతున్న రాజా అరుణ వచ్చిన అలికిడికి తలతిప్పి చూశాడు. అరుణ మొహంలోని ప్రశ్నార్థకాన్ని చూసి, "ఉన్నట్టుండి జ్వరం వచ్చేసిందండీ. శలవు పెట్టి వచ్చేశాను!" అన్నాడు నీరసంగా నవ్వుతూ.

"అయ్యో అలాగా!! డాక్టరు దగ్గరకి వెళ్లారా?" ఆతృతగా ప్రశ్నించింది అరుణ.

"నా దగ్గర ఏవో టాబ్లెట్స్ వున్నాయిలెండి. తగ్గకపోతే సాయంత్రం వెళతాను!" అన్నాడు రాజా. "ఉండండి, ఓ కప్పు కాఫీ పెట్టి తీసుకువస్తాను" అతని సమాధానం కోసం ఎదురుచూడకుండా గిర్రున వెనక్కితిరిగి వెళ్లింది అరుణ.

అరుణ కాఫీ తీసుకువచ్చేసరికి రాజా మంచంమీద పడుకునివున్నాడు, కళ్లమీదుగా మోచెయ్యి పెట్టుకుని.

"కాఫీ తెచ్చాను..." క్షణం తటపటాయించి నెమ్మదిగా అంది అరుణ.

రాజా చెయ్యితీసి చూశాడు. కళ్లు ఎర్రగావున్నాయి. నెమ్మదిగా లేచికూర్చుని అరుణ చేతిలోని కాఫీ కప్పు అందుకున్నాడు.

అరుణ వెళ్లిపోబోయింది!

"శ్రీకాంత్ పడుకున్నాడా?" వెనకనించి రాజా ప్రశ్నించాడు.

"ఆc..."

క్షణకాలం నిశ్శబ్దం తర్వాత. "మీకేమీ అభ్యంతరం లేకపోతే కాసేపు కూర్చుంటారా?" అన్నాడు రాజా.

అరుణ విశాలనేత్రాలు ఆశ్చర్యంతో మరింతపెద్దవై రెపరెపలాడాయి. "ఎందుకు?" అంది.

"నెల్లాళ్లుగా నేను మీతో మాట్లాడాలనుకుంటున్న ఓ విషయం యిప్పుడు మాట్లాడాలనుకుంటున్నాను గాబట్టి..."

అరుణ మొహంలో ఆశ్చర్యంతోబాటు అనుమానం కూడా ప్రవేశించింది. నిలబడ్డచోటు నించి కదలకుండా, "ఏమిటది?" అంది.

రాజా పెదవులమీద చిరునవ్వు విరసింది.

"అంత అనుమానించదగిన వ్యక్తిలా కనబడుతున్నానా అరుణా, నేను?" మృదువుగా ప్రశ్నించాడు.

రాజా స్వరంలోని మృదుత్వానికి ఒక్కక్షణం చలించింది అరుణ. తన అనుమానానికి సిగ్గుపడుతూ, "చెప్పండి..." అంది, తలవంచుకుంటూ.

"ముందు మీరు అలా కూర్చోండి!" ఖాళీ కప్పును కిటికీలో పెడుతూ కుర్చీ చూపించాడు రాజా. అరుణ కూర్చుంది.

ఎలా మొదలుపెట్టాలా అన్నట్టుగా క్షణంసేపు తటపటాయించిన రాజా చివరకి, "అరుణా, నేను మీకు పరిచయమైనప్పటి కంటె ఎక్కువగానే తెలుసు! నేను మీతో కాస్త చొరవగా చనువుగా మాట్లాడటానికి మీ కేమీ అభ్యంతరం లేదుగా?" అన్నాడు.

అరుణ తల వంచుకునే, అభ్యంతరమేమీ లేదన్నట్టుగా తల అడ్డంగా వూపింది.

"అయితే ఒక ప్రశ్న అడుగుతాను, సూటిగా జవాబు చెప్పండి! మీరు మళ్లీ పెళ్లి చేసుకోవటానికి ససేమిరా అంగీకరించటంలేదని హరి నాకు చెప్పాడు! ఎందుకని?"

అరుణ చప్పున తలెత్తింది. బాధ, కోపం కలగలుపుగా కళ్లల్లో ప్రతిఫలిస్తుండగా "ఇప్పుడు ఆ ప్రస్తావన దేనికి?" అంది.

"అయితే ఈ ప్రస్తావన తీసుకురావటానికి వేరే సందర్భం అంటూ ఏమైనా వుందా...?"

"... "

రాజా కూడా ఒక్క క్షణం మౌనంగా వుండి, తర్వాత "నాకు నిజంగా నీ సమాధానం కావాలి, అరుణా! నేను ఎంత ఆతృతగా అడుగుతున్నానో అర్థంచేసుకో! నువ్వు రెండోపెళ్లి వద్దంటున్నది దేనికి? నీ రెండోభర్త... యిలా అంటున్నానని ఏమీ అనుకోకు! నిన్ను యిప్పుడు చేసుకోబోయే వ్యక్తి కూడా వ్యసనపరుడూ, దుర్మార్గుడూ అవుతాడని భయమా? నిన్ను ఒకసారి పెళ్లైనదానివిగా కించపరిచి నీ జీవితాన్ని నరకం చేస్తాడేమోనన్న సందేహమా? దేనికోసం నువ్వు మళ్లీ పెళ్లంటే భయపడుతున్నది?" అన్నాడు.

రాజా మాటలు వింటున్న అరుణకి కళ్లల్లో నీళ్లు తిరిగాయి! అన్నయ్య వదిన కూడా ఏనాడూ తనతో యిలా మాట్లాడలేదు. "మళ్లీ పెళ్లి చేస్తాం చేసుకో చేసుకో" అన్నారేగాని తన మనసుకి యింతచేరువగా వచ్చి తన మనసులోని భయాలేమిటో సందేహాలేమిటో అసలు తనేమిటో అన్నది తెలుసుకోవాలని ఎప్పుడూ ప్రయత్నించలేదు! అలా అని వాళ్లకి తనమీద ప్రేమ లేదనికాదు! కాని వాళ్లకి భిన్నంగా మరోవైపునించి ఆర్ద్రత అంచుల్ని అధిగమించి తన మనసుకి చేరువగా రావాలని యితనెందుకు ప్రయత్నిస్తున్నాడు?

అరుణ మౌనాన్ని మరోలా అర్థంచేసుకున్నాడు రాజేంద్ర.

"పోనీలే అరుణా, నీకు నాతో ఏమీ చెప్పడం యిష్టంలేకపోతే వద్దు... ఏమీ చెప్పొద్దు!" నిర్లిప్తంగా అన్నాడు.

అరుణ చప్పున తలెత్తి అతనివేపు చూసింది.

"లేదు... లేదు... నాకిష్టం లేదని కాదు..." అంది కన్నీళ్లతో.

అరుణ కళ్లలో నీటిని చూసి చలించిపోయాడు రాజా!

"బాధపడకు అరుణా! నిన్ను నువ్వు దురదృష్టవంతురాలివని భావిస్తే లోకంలో నీ కంటె యింకా ఎక్కువ దౌర్భాగ్యులు నీకు తెలియనివారు ఎందరో వుంటారని గుర్తుంచుకో!" రాజా కంఠం వణికింది.

"నిజమే కావచ్చు! కాని నా పరిధిలో నా బాధే నాకు అనంతం! నేను మళ్లీ పెళ్లికి ఎందుకు ఒప్పుకోవటం లేదని అడిగారే... కొంతవరకూ మీరు చెప్పింది నిజమే! కాని ముఖ్యంగా నేను ఒప్పుకోనిది బాబు కోసం! అదృష్టమో, దురదృష్టమో వాడిని కన్నాను! ఆడదైనా సవతి పిల్లలతో రాజీ పడగలుగుతుందేమోగాని మగవాడు సవతిపిల్లల్ని అసలు భరించలేడన్నది నా నమ్మకం! అందుకే, బాబు కోసం... వాడికి తండ్రి లేకపోయినా పర్వాలేదుగాని సవతితండ్రి చేతిలో బాధలు పడకూడదనే..." అరుణ యింక మాట్లాడలేకపోయింది.

రాజా ఒక్క నిమిషం మాట్లాడలేదు. తర్వాత, "నిన్ను యింతలా ఎందుకు అడిగానో తెలుసా అరుణా..." అన్నాడు.

"ఎందుకు?" అరుణ మొహంలో ఆశ్చర్యం కనబడింది.

"నీ మనసేమిటో తెలుసుకుని... నీకు అభ్యంతరంలేకపోతే నన్ను బాబు తండ్రిగా స్వీకరిస్తావని!"

"రాజా..." అరుణ అదిరిపడింది.

"మీకేమైనా మతిపోయిందా?"

"ఒకప్పుడు పోయింది అరుణా ! మతిపోయి దాదాపు పిచ్చివాణ్ణే అయ్యాను! నిజానికి ఆ దెబ్బనించి యింకా కోలుకోలేదు కూడా! అందుకే... నా స్వార్థం కోసమే నేను పూర్తిగా కోలుకోవటం కోసమే నిన్నీవరం అడుగుతున్నాను!"

"రాజా... మీరు చెప్పేది నాకేమీ అర్థం కావటంలేదు!"

"చెబుతాను, అరుణా. అంతా వివరంగా చెబుతాను! ఏడేళ్లక్రితం నాకు అనేక పెళ్లి సంబంధాలు వస్తున్నప్పుడు నేనూ సహజంగానే మహోత్సాహంగా వుండేవాణ్ణి. అయితే నాకు మొదటినించీ పిల్లలంటే చాలా యిష్టం. యిరుగుపొరుగు పిల్లలందర్నీ చేరదీసి ఆడిస్తూ వుండే వాణ్ణి. నా భవిష్యత్తు గురించి నేను కనే కలల్లో నా పిల్లలే ఎక్కువగా వుండేవారు. ముచ్చటైన పాపా, బాబూ, అందంగా, ఆరోగ్యంగా తెలివిగా కేరింతలు కొడుతుంటే నేనూ నా భార్యా గార్డెన్‌లో కూర్చుని టీ తాగుతూ వాళ్లనిచూసి పరవశించిపోవాలన్నది నా కోరిక! నగటు మగవాడిలో వుండే పితృత్వపుకాంక్ష నాలో ఒకపాలు ఎక్కువే! యిలా కొన్నాళ్లు గడిచాకా నా ఫ్రెండ్ ఒక డాక్టరుంటే, వాడిదగ్గర సరదాగా నన్ను నేను టెస్ట్ చేయించుకున్నాను! వచ్చిన రిపోర్ట్ చూసి దాదాపు పిచ్చివాణ్ణే అయాను! నేను తండ్రినయ్యే అవకాశం నూటికి నూరుపాళ్లూ లేదు! అంతే... ఆ క్షణం నించీ పెళ్లిమాట తలపెట్టటం మానేశాను! పెళ్లి అయిన కొత్తలో జీవితమంటే కేవలం శృంగారమే కావచ్చు! కాని కొన్నాళ్లకైనా భార్యాభర్తలకి తలిదండ్రులు కావాలనే కోరిక పుట్టక మానదు! నా సంగతి తెలిసి తెలిసీ ఒక ఆడపిల్ల జీవితాన్ని పాడుచెయ్యదలచుకోలేదు! ఈ సంగతి నాలోనే రహస్యంగా వుంచుకున్నాను. నేను పెళ్లి చేసుకోలేదన్న అసంతృప్తితోనే అమ్మా నాన్నా పోయారు. ఇప్పుడు చెప్పు అరుణా... యవ్వనోద్రేకపు ప్రేమికుడిగా నిన్ను కోరటంలేదు! ఎడారిలాంటి నా మనసు మీద అమృతవర్షం కురిపించమని అడుగుతున్నాను! బాబు ఎవరికో పుట్టినవాడన్న మత్సరం నాకు లేదు! దైవసమానుడైన ఆ పసివాడి లేతమనసులో నేను 'వాడి నాన్నని' అనిపించుకోవాలని ఆశపడుతున్నాను! నువ్వు ఎవరితోనో కొన్నాళ్లు కాపురంచేసి వచ్చావన్న ఈర్ష్య నాకు లేదు! నీ గతాన్ని నా గతాన్ని సమాధిచేసి, కొత్త జీవితాన్ని ప్రారంభించటానికి నీ చేయూతనిమ్మని కోరుతున్నాను..."

• • •

"నాన్నా ఈ సారీ నేనే ఫస్ట్!" రాజేంద్ర స్కూటర్ ఆగినచప్పుడు వినీవినడంతోనే ప్రోగ్రెస్‌కార్డు పట్టుకుని ఎదురు పరిగెత్తాడు శ్రీకాంత్. స్కూటర్‌కి స్టాండ్‌వేసి ఏడేళ్ల శ్రీకాంత్‌ని అమాంతం ఎగరేసి దింపాడు రాజేంద్ర. "అయిందా, తండ్రీ కొడుకుల సంబరం..." గుమ్మంలో నిలబడి చిరునవ్వుతో చూస్తూ అంది అరుణ. పెదవులమీద ఆ చిరునవ్వుతోబాటు అలవాటుగా కనురెప్పలచాటున ఒక కన్నీటిచుక్క కూడా తిరిగింది, స్వచ్ఛంగా విరిసిన మల్లెమీద మంచుబిందువులా!

మంచి మనసుకి మానవత్వానికీ మనసులోతుల్లోంచి కనురెప్పలచాటుకి ఉబికిన ఒక్క నీటిచుక్క చాలు, అంతకంటె యింకే సన్నాహాలూ, కృతజ్ఞతలూ అక్కర్లేదు! ☐

# మనీలా విజ్ఞాన సదస్సులో పాల్గొన్న ఏకైక భారతీయ వనిత



## శ్రీమతి యమున

ఫిలిప్పైన్స్ రాజధాని మనీలాలో, ప్రెస్ ఫౌండేషన్ ఆఫ్ ఏషియా, హెచ్.కె.డబ్ల్యు. వీడియో వర్క్‌షాప్ ఆఫ్ జపాన్ కలిసి యు.ఎస్.ఒ, యు.ఎన్.ఫండ్ ఫర్ పాపులేషన్ ఏక్టివిటీస్ సహకారంతో విజ్ఞాన శాస్త్రానికి సంబంధించి నిర్వహించిన ఆసియా, పసిఫిక్ ప్రాంతీయ దేశాల సమావేశం జరిగింది. క్రీ.శ.2000 నాటికి పత్రికలు, సమాచార కేంద్రాల్లో (రేడియో, టి.వి.) స్త్రీల పాత్రపై చర్చ ఈ సెమినార్‌లో ముఖ్యాంశం. మనదేశం నుంచి ఈ సమావేశంలో పాల్గొన్న ఏకైక వనిత—శ్రీమతి యమున. ఈమె మద్రాసు దూరదర్శన్ కేంద్రంలో సైన్స్ ప్రోగ్రామ్స్ ప్రొడ్యూసర్‌గా వుంటున్నారు.

శ్రీమతి యమునకు బాల్యం నుంచే విజ్ఞానశాస్త్రం పట్ల అభిరుచి వుండేది. రసాయన శాస్త్రంలో ఆమె ఆరు పరిశోధనా పత్రాలు సమర్పించారు. మద్రాసు దూరదర్శన్ ద్వారా ఆమె పలు వైజ్ఞానిక కార్యక్రమాలను ప్రాంతీయ, జాతీయ ప్రసారాలకోసం రూపొందించారు.

1981, '83, '87 సంవత్సరాలలో శ్రీహరికోటలో జరిగిన ఉపగ్రహ ప్రయోగ కార్యక్రమాల టి.వి. ప్రసారాలు, సంపూర్ణ సూర్యగ్రహణం, ఉపగ్రహ పరిశోధనలపై ఆమె తయారు చేసిన టి.వి.కార్యక్రమాలు వీటిలో చెప్పుకోదగ్గవి. ఆమె రూపొందించిన 'వండర్ ఆఫ్ ది వరల్డ్' 1984-85 సంవత్సరానికి ఆమెకు ఉత్తమ టి.వి.నిర్మాత అవార్డును తెచ్చిపెట్టింది. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా, వివిధ భాషల కంప్యూటర్‌ని మద్రాసు దూరదర్శన్ కేంద్రంలో అమర్చడానికి ఆమె విశేషంగా కృషి చేస్తున్నారు.

1982 లో ఆమె మద్రాసులో జరిగిన అంతర్జాతీయ వైజ్ఞానిక సదస్సులో పాల్గొన్నారు. "ఆ కారణంగానే నన్నీ మనీలా సదస్సుకు ఆహ్వానించారు. గత సంవత్సరం జరిగిన సెమినార్‌కు కూడా నాకు ఆహ్వానం వచ్చింది. కానీ కారణాంతరాల వల్ల పాల్గొనలేకపోయాను. 'మేం చాలా నిరుత్సాహం చెందాం. కానీ ఈసారి తప్పకుండా పాల్గొనాలి.' అని నిర్వాహకులు రాశారు. ఈ సదస్సులో మనదేశంతో పాటు, పాకిస్తాన్, సింగపూర్, మలేసియా, ఫిజి, ఫిలిప్పైన్స్ థాయ్‌లాండ్, నేపాల్, శ్రీలంక, జపాన్ మొదలైన దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు.

"ప్రతినిధులు వారి వారి దేశాల్లో స్త్రీల స్థితిగతులు, ప్రగతికై చేపట్టిన కార్యక్రమాల గురించి పది పేజీల రిపోర్టు సమర్పించాలి. ఐదురోజులపాటు జరిగిన ఈ సెమినార్‌లో ఎలక్ట్రానిక్ మీడియాపై రెండవ రోజు జరిగిన చర్చకు నేను అధ్యక్షత వహించాను.

"ఈ సదస్సులో నేను గ్రహించిన ముఖ్యమైన విషయం—ఈ దేశాలలో భారతీయ వనితకు ఒక మంచి గుర్తింపు వుంది. ఫిజి దేశానికి చెందిన వనితలు రెండవ స్థానంలో వున్నారు. ఇతర దేశాల వనితలకు కళాశాల చదువు, వారిజనాభా దృష్ట్యా చూస్తే అధిక శాతం లేదు. వారికి సరైన సాంఘిక భద్రత, గౌరవమూ కూడా మనదేశంతో పోల్చి చూస్తే తక్కువే అని చెప్పాలి. థాయ్‌లాండ్ దేశ స్త్రీల గురించి చెప్పనక్కర్లేదు. ఫిలిప్పైన్స్ దేశ ప్రతినిధి తన ప్రసంగంలో ఆవేదనతో—'మా దేశ స్త్రీలకు ఇమేజా—అనలా పదం అంటే ఏమిటో కూడా అధిక సంఖ్యాకులకు తెలియదు' అన్నారు. నిజానికి ఫిలిప్పైన్స్ దేశ స్త్రీల స్థితి గతి జాలికొలిపే విధంగానే వుంది. మార్కొస్ పాలనలో ఏర్పడ్డ, దారిద్ర్యం, ఆర్థిక మాంద్యమూ యింకా వారిని పట్టిపీడిస్తూనే వున్నాయి. ప్రస్తుతం వున్న శ్రీమతి అక్వినో పాలనలో అన్న వస్త్రాలకు మాత్రం ధరలు తగ్గించారు. వేశ్యావాటికలలోని స్త్రీల పునరుజ్జీవనానికి, సన్మార్గంలో వారిని పెట్టేందుకు అనేక ప్రణాళికలు అమలు జరుపుతున్నారు. మార్కొస్ తన కోసం నిర్మించుకున్న భవంతి యిప్పుడు వస్తుప్రదర్శనశాలగా మారింది. అందులో శ్రీమతి ఇమాల్డా మార్కొస్ గదిలో ఆమె పాదరక్షలే రెండు వేల జతలకు పైగా వున్నాయి! ఇందుకు భిన్నంగా ప్రస్తుత అధ్యక్షురాలు శ్రీమతి అక్వినో ఒక చిన్న ఫ్లాట్‌లో వుంటున్నారు.

"ఈ సెమినార్‌లో పాల్గొన్న ప్రతినిధులు WOCAP పేరిట ఒక సంస్థని ఏర్పాటు చేశారు. తమతమ దేశాలలోని పత్రికలు, యితర ప్రచార ప్రక్రియలకు చెందిన వనితలను ఎన్నుకుని, వాళ్లకి శిక్షణ యివ్వడానికై ఏర్పాటు చేయబడిన సంస్థ యిది. లైట్నింగ్ ఎలక్ట్రానిక్ విధానంలో ఇంజనీర్లయిన స్త్రీలకు శిక్షణ, స్క్రిప్టు రైటింగ్, ఎడిటింగ్, డెవలప్‌మెంటల్ న్యూస్ విధానాలలో శిక్షణ—యీ సంస్థ చేపట్టే కార్యక్రమాలు. మనదేశం నుంచి యిందులో శిక్షణ పొందడానికి పన్నెండుమంది వనితలు ఎన్నికయ్యారు." అన్నారు సెమినార్ విశేషాల గురించి చెబుతూ శ్రీమతి యమున.

మనీలా నుంచి స్వదేశానికి తిరిగి వస్తూ, మధ్యలో సింగపూర్, మలేసియా దేశాలలోని టి.వి.సెంటర్స్ సందర్శించి, అక్కడివారికి శిక్షణ కూడా యిచ్చారామె.

భారత వైజ్ఞానిక రచయితల సంఘం కార్యవర్గ సభ్యురాలైన శ్రీమతి యమున ఆశయం—'విజ్ఞానం సామాన్య మానవునికి కూడా అందుబాటులో వుండాలి' అని. అందుకై ఆమె తీవ్రంగా కృషి చేస్తున్నారు. ☐